మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## వివాహిత మహిళ అనుమానాస్పద మృతి

**మిరుదొడ్డి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
వివాహిత మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన మొగుళ్ల కమలాకర్‌కు వర్గల్ మండలం గుంటుపల్లికి చెందిన బొమ్మ మల్లయ్య లక్ష్మీల కూతురు పద్మ(22) గత రెండు యేండ్ల క్రితం వివాహం జరిగింది. గత కొద్ది రోజులుగా భార్యభర్తల మధ్య మనస్పర్ధలు గొడవలు కుటుంబ కలహాల నేపథ్యంలో శనివారం ఉదయం మొగుళ్ల పద్మ నిర్జీవమై పడి ఉండడంతో మృతురాలి కుటుంబీకులు భర్త కుటుంబీకులు హత్య చేశారని ఆరోపించారు. మృతురాలి బంధువులు కుటుంబీకులు మిరుదొడ్డికి తరలివచ్చి ఇంటి ముందు గొడవకు దిగడంతో ఉద్రిక్త వాతావరం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు కలగజేసుకొని సముదాయించే ప్రయత్నం చేశారు. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**హుస్నాబాద్,డిసెంబరు09,ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇటీవల ప్రమాదానికి గురై తొంటి మార్పిడి అయిన నేపద్యంలో ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న శనివారం రోజున హుస్నాబాద్‌లోని దాస ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో కౌన్సి లర్లు బోజు రమాదేవి రవిందర్, వాలసుప్రజ నవీన్‌రావు, గూళ్ల రాజు, గోవింద రవి, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న, మాజీ మున్సిపల్ చైర్మెన్ సుద్దాల చంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు యండి అయూబ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్ తదితరులు ఉన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

# ఆర్టిసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభం


మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ శరత్


ఉచిత బస్సు ప్రయాణాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్


మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే రోహిత్‌రావు

**సంగారెడ్డి జిల్లాలో..**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహాలక్ష్మి పథకాలను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ప్రారంభించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరనలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు పథకాన్ని కలెక్టర్ ప్రారంభించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే కార్యక్రమాన్ని అందంగా ముస్తాబు చేసిన ఆర్టీసి బస్సును జండా ఊపి (మహిళా అధికారులు, మహిళలు) కలెక్టర్ ఆరంభించారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలు, బాలికలు ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచింగా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా ఎక్కడికి ప్రయాణించవచ్చన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్టీసి ఆర్ఎం ప్రభులత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రిదేవి, జిజిహెచన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, మెడిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, ఆరోగ్య శ్రీ కో-ఆర్డినేటర్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ మహిళలు పాల్గొన్నారు.

**సిద్దిపేట జిల్లాలో..**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** టిఎస్ ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం మహిళలకు ఒక వరం లాంటిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ అసుపత్రి అవరణలో శనివారం మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు టిఎస్ ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని ఆర్టీసి బస్సు ముందు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి ఆర్టీసి బస్సులో సిద్దిపేట పాత బస్టాండు వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రోజు దాదాపు 30 నుంచి 40 వేల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని తెలిపారు. మహిళలు బస్సులో ఉచితంగా ప్రయాణించడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్టీసి బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా డబ్బులను అదా చేసుకోవచ్చునని తెలిపారు. టిఎస్ ఆర్టీసి పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా, సీటీ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపారు. జిల్లాలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం**

**రూ.10 లక్షల పథకాన్ని ప్రారంభించిన : జిల్లా కలెక్టర్**

ఆరోగ్య శ్రీ పథకం 2008లో ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం రూ.10 లక్షల పథకాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ అసుపత్రిలో ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ. 5 లక్షల వైద్య సాయం పేదలకు అందేదని తెలిపారు. ఇక నుంచి ఈ పథకం ద్వారా రూ.10 లక్షల వైద్య సహాయం అందుతుందన్నారు. జిల్లాలోని 9 ప్రైవేటు అసుపత్రుల్లో 5 ప్రభుత్వ అసుపత్రుల్లో అమలవుతుందన్నారు. నిరుపేదలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా రూ.10 లక్షల వరకు ఖరీదైన కార్పోరేట్ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అయా కార్యక్రమాలలో ఆర్టీసి, వైద్యాధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, ఎం.డి.ఇమామ్(అత్తు), దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

**మెదక్ జిల్లాలో...**

**మెదక్ అర్బన్, డిసెంబర్9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ఆదేశాల మేరకు మహాలక్ష్మీ పథకం, రాజవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 10 లక్షలకు పెంపు పథకాలను శనివారం మెదక్ జిల్లా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పథకానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చసిన కార్యక్రమంలో కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో 10 లక్షలకు పెంపు ద్వారా 1672 వ్యాధులకు చికిత్సను అన్ని స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్లలో ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని కలెక్టర్ రాజర్షిషా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రయాణం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆర్టీసీ బస్సు డిపో వరు మహిళలు, విద్యార్థులతో ప్రయాణించారు. మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు టీఎస్ఆర్టీసీ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జి టికెట్ అందించడం జరుగుతుందని, ఇది మహిళా సాధికారతకు దోహదపడుతుందన్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని వెల్లడించారు. హైదరాబాద్‌లో నడిచే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లోనూ ఉచిత ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ ఆసుపత్రుల్లో ఉన్న 108 వాహనాలను అత్యవసర సేవలకు మాత్రమే వినియోగించాలని వైద్యాధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రారంభించిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత ప్రయాణంతో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున బస్ స్టేషన్ల నిర్వహణపై దృష్టి సారించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. మంచి స్ఫూర్తితో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం క్యాక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ టీఎస్ ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చందు నాయక్, డీసీహెచ్ చంద్రశేఖర్, పీడీ మెప్మా ఇందిరా, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఆర్టీసీ డీఎం సుధ, మెదక్ తహశీల్దార్ శ్రీనివాస్, మహిళలు, ప్రజాప్రతినిధులు, మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఎమ్మెల్యేలుగా ప్రమాణం

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్9 ప్రభాతవార్త:**
అసెంబ్లీలో శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ అసెంబ్లీ నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన పద్మాదేవేందర్‌రెడ్డిపై సుమారు 10 వేల ఒట్ల పైచిలుకు ఓట్ల మోజారిటీతో గెలుపొందారు. కాగా శనివారం శాసనసభలో ప్రొటెమ్ స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ ఎదురుగా మైనంపల్లి రోహిత్ ఇంగ్లీష్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.


ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న మైనంపల్లి రోహిత్

**సిద్దిపేట ఎమ్మెల్యేగా హరీష్ రావు...**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట నియోజకవర్గం నుంచి ఏడో సారి బిఅర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు భారీ మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం హైదారాబాద్‌లో జరిగిన శాసనసభ సమావేశాలలో మొదటి రోజు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.


ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న తన్నీరు హరీష్‌రావు

**పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్ రెడ్డి...**

**పటాన్‌చెరు, నవంబర్ 9,ప్రభాతవార్త:**
మిని ఇండియాగా పెరొందిన పటాన్‌చెరు నియోజకవర్గం నుండి మూడోసారి శాసనసభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించడం మరింత బాధ్యతను పెంచిందని శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. మూడోసారి పటాన్‌చెరు ఎమ్మెల్యేగా రాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశీస్సులతో కేటీఆర్, హరీష్‌రావు ప్రోత్సాహంతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల అండదండలతో మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని ఆయన తెలిపారు. ప్రజల ఆకాంక్షలు ఆలోచనలకు అనుగుణంగా గత దశాబ్ది కాలంలో 9వేల కోట్ల రుపాయలతో నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అందించి ప్రజల ఆర్థిక అభ్యున్నతికి తోడుగా నిలుస్తామన్నారు. గత 35 సంవత్సరాలుగా కష్టసుఖాల్లో గెలుపు ఓటముల్లో వెన్నంటి నిలుస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.


ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గూడెం మహిపాల్‌రెడ్డి

**నర్సాపూర్ ఎమ్మెల్యేగా సునీతాలక్ష్మారెడ్డి...**

**నర్సాపూర్, డిసెంబర్ 8.ప్రభాతవార్థ:**
నర్సాపూర్ అసెంబ్లీ స్థానం నుండి ఇటీవల జరిగిన ఎన్నికల్లో నర్సాపూర్ ఎమ్మెల్యేగా వాకిటి సునీతా లక్ష్మారెడ్డి విజయం సాధించిన విషయం పాఠకులకు విదితమే. అయితే శనివారం తెలంగాణ అసెంబ్లీ లో ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఓవైసి వ్యవహరించారు. ఈమేరకు అసెంబ్లీ ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ నర్సాపూర్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సునీతారెడ్డి ఇప్పటి వరకు 4 సార్లు ఎమ్మెల్యేగాఅసెంబ్లీ లో ప్రమాణం స్వీకారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో 3 సార్లు నర్సాపూర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుండి నర్సాపూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది 4 వ సారి నర్సాపూర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు.


తెలంగాణ అసెంబ్లీలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సునీతాలక్ష్మారెడ్డి

**నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా డాక్టరు.సంజీవరెడ్డి...**

**నారాయణఖేడ్,మనూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త:**
గతనెల 30వ తేదిన జరిగిన శాసన సభకు జరిగిన ఎన్నికల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన డాక్టరు పట్లోళ్ల సంజీవరెడి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం హైదరాబాద్ అసెంబ్లీలో ప్రోటెమ్ స్పీకర్ అక్బోరొద్దిన్ ఓవైసీ నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టరు సంజీవరెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్‌కు అన్ని రంగాల్లో అబివృద్ధి చేస్తానని ఆయన .పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంపై తనకు పూర్తిగా అవగాహన ఉందని ప్రణాళిక బద్దంగా నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్నిన రంగాల్లో అభివృద్ధి చేసి నారాయణఖేడ్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు కూడా సహయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఎమ్మెల్యేగా మాణిక్‌రావు ప్రమాణ స్వీకారం...**

**జహీరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
జహీరాబాద్ ఎమ్మెల్యేగా కొనింటి మాణిక్‌రావు శనివారం రాష్ట్ర శాసన సభలో ప్రొటెం స్పీకర్ అక్కబరుద్దీన్ ఓవైసి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశాక శాసన సభ ఆవరణలో జహీరాబాద్‌ని యోజకవర్గానికి చెందిన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.


శాసన సభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న మాణిక్‌రావు

## ఎమ్మెల్యేను సన్మానించిన మండల నాయకులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అయన నివాసం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ తన గెలుపునకు కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అందుబాటులో ఉంటూ సేవలు అందించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, ఒగ్గు దామోదర్, శ్రావణ్,రవి, వెంకటేశ్వరరావు, నర్సయ్య, రాజు, మధుసూదన్‌రెడ్డి, పోచయ్య, చెన్నారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల దేవస్థానంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

**-భక్త జన సందోహంగా మారిన చాకరిమెట్ల అటవీ ప్రాంతం**

**శివ్వంపేట, డిసెంబర్9 ప్రభాతవార్త:**
ఉమ్మడి మెదక్ జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శివ్వంపేట మండలం చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయ పరిసరాలు శనివారం వేలాది మందితో భక్త జన సందోహంగా కనిపించాయి. కార్తీక మాసంలో చివరి శనివారం కావడంతో వివిధ జిల్లాల నుండే కాకుండా హైదరాబాద్ నగరం నుండి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చి శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు తరలి రావడం వల్ల చారిమెట్ల అటవీ ప్రాంతమంతా భక్తజన సందోహంగా మారిందనే చెప్పవచ్చు. దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు దేవదత్తుశర్మ, శ్రీవాత్సవశర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చనలు, అభిషేకాలు, శనిగ్రహ పూజలతో పాటు వివిధ రకాల పూజలు నిర్వహించారు. అనేక మంది దంపతులు వ్రతాల మండపంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సార శ్రీనివాస్, ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్తీక మాసం పర్వదినం రోజుల్లో నాగిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బి. ప్రభాకర్‌రెడ్డి భక్తులకు అన్నదాన వితరణ ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


చాకరిమెట్లలో పూజలు నిర్వహిస్తున్న ఆంజనేయ శర్మ, అర్చకులు

## అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదు

**-ప్రొటోకాల్‌ను పాటించని ఆర్టీసి అధికారులు**

**నర్సాపూర్, డిసెంబర్ 8.ప్రభాతవార్థ:**
నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభ కార్యక్రమానికి స్థానిక మహిళా ఎమ్మెల్యే సునీతారెడ్డిని ఆహ్వానించక పోవడం ప్రోటో కాల్ ఉల్లంఘించడమేనని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, పట్టణ అధ్యక్షులు పం బళ్ళ బిక్షపతి, సత్యంగౌడ్‌లు ఆరోపించారు. శనివారం నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలోని 76 సర్వేనెంబర్ లో శుక్రవారం రెవెన్యు, మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేయడంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రమేయం ఉన్నట్లు ఆరోపించడం మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ కు తగద న్నారు. ఈ అక్రమ కట్టడాల కూల్చివేతలో ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రమేయం ఎంత మాత్రం లేదన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓట్లు వేయలేదన్న నేపంతో కక్ష పూరితంగా నిరుపేదల ఇండ్లను కూల్చి వేయడం సరికాదన్నారు. మహిళా ఎమ్మెల్యేగా ఉన్న సునీతారెడ్డిని ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభ కార్యక్రమానికి ఆహ్వానించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. నర్సాపూర్‌లో పాత ప్రభుత్వ భవనాలు కూల్చి వేసినందున ఆ భవనాల సామాగ్రి ఏమైందో వివరాలను తెలియజేయాలని మున్సిఫల్ చైర్మన్ మరళీయాదవ్‌కు సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుమ్మరి నాగేశ్, దావూద్, ఆంజనేయులుగౌడ్, పాల్గొన్నారు.


నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు తదితరులు

## మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది


మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కోహెడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
రాష్ట్ర రవాణశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పొన్నం ప్రభాకర్‌ను శనివారం మండల మాజీ వైస్ ఎంపిపి రాచకొండ చక్రధర్‌రావు, మండల జర్నలిస్టులు హైదరాబాద్‌లోని అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చక్రధర్‌రావు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ తొలి మంత్రిగా నియామితులు కావడం సంతోషంగా ఉందన్నారు. కోహెడ మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజే జిల్లా ఉపాధ్యక్షులు పున్నం రాజు, మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు అరిసనపల్లి ముని, ప్రధాన కార్యదర్శి ముల్కల హరీష్, సంయుక్త కార్యదర్శి వద్దెపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా సోనియాగాంధీ జయంతి వేడుకలు**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శనివారం సోనియాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు పార్టీ నాయకులు మహిళలకు ఉచిత బస్సువద్ద జెండా ఊపి ప్రారంభించారు. అయా కార్యక్రమాలలో పార్టీ నాయకులు మంద ధర్మయ్య, శంకర్, నారాయణగౌడ్, నిర్మల జయరాజ్, సతీష్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : డిఎస్‌పి రఘు

**జహీరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు, బాలికలు సద్వినియోగం చేసుకోవాలని డిఎస్‌పి రఘు సూచించారు. శనివారం పట్టణంలోని ఆర్టీసి బస్సు డిపో ఆవరణలో మహిళలు ఉచితంగా ప్రయాణించే బస్సును రంగు రంగు పూలతో అందంగా ముస్తాబు చేయగా డిఎస్‌పి రఘు బస్సును జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిఎస్‌పి మాట్లాడుతూ మహిళలు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే సందర్భంగా ఎవైనా సమస్యలు ఉత్పన్నమైతే పోలీసుల దృష్టికి తేవాలన్నారు. ఉచితంగా మహిళలు ప్రయాణించే సౌకర్యం ఉండటంతో బస్సుల్లో రద్దీ అధికంగా ఉండే అవకాశాలు ఉంటాయని, అందుకు అనుగుణంగా ఆర్టీసి అధికారులు బస్సులను నడపాలని డిపో మేనేజర్‌కు సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకట సూర్యనారాయణ ఆర్టీసి అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి రఘు

## గీతం విద్యార్థులకు బిల్ గ్రాంటు

**పటాన్‌చెరు, నవంబర్ 9, ప్రభాతవార్త:** గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఏడుగురు విద్యార్థులకు పరపతి అభివృద్ధి కోసం ఉత్తమ వినియోగ పెట్టుబడి(బిల్డ్) గ్రాంటు లభించింది. ప్రతీ విద్యార్థి ఈ పథకం కింద లక్షల రుపాయల నగదును అందుకొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఐఐటీ హైదరబాత్‌లోని ఐటీఐసీ ఇంక్యుబేటర్, గ్రీన్కో గ్రూపు గీతం ఆవిష్కర్తల అసాధారణమైన పనిని గుర్తించి సత్కరించాయి. మురుగునీటి నిర్వహణలో స్థిరమైన పరిష్కారాలు చూపిన గీతం పూర్వ విద్యార్థి అనౌష్ కెవి స్టెమ్ క్వెస్ట్‌ను రూపోందించిన సీఎస్ఈ రెండో ఏడాది విద్యార్థి లోచన్ మతుమిల్లి మన దాహాన్ని తీర్చుకోవడానికి ఆరోగ్యకరమైన విధానాన్ని పరిచయం చేసిన బీ ఫార్మ విద్యార్థి నమ్రత యంత్రాప్రగడ దృష్టి లోపం ఉన్న వారికి వినూత్న పరిష్కారం చూపిన బికాం (హానర్స్) విద్యార్థిని సుష్మాదేవి ప్రత్తిపాటి సృజనాత్మక చాతుర్యంతో షాపింగ్ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చిన సీఎస్ఈ చివరి ఏడాది విద్యార్థి సజ్జాద్ హుస్సెన్ అస్తమా కేర్ మేనేజ్‌మెంట్లో తాజా జీవితాన్ని పోందేలా చేసిన సీఎస్ఈ మూడో ఏడాది విద్యార్థి మేడమల్లి సుచంద్రహాస్లు ఈ లక్ష రుపాయల గ్రాంటును అందుకున్నారు. ఈ పురస్కారం గీతం అందించిన ప్రోత్సాహక వాతావరణాన్ని మాత్రమే కాకుండా ఆవిష్కర్తల అసాధారణ ప్రతిభన కూడ వెల్లడిస్తుంది. గీతం అందించిన వనరులు, మార్గదర్శనం, ప్రోత్సాహకాలు ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఈ విజయాన్ని కొనసాగించాలని వెంచర్ డెవలప్‌మెంట్ కేంద్రం లోని శిక్షకులు కోరుకుంటున్నారు. సృజనాత్మకత, ఆవిష్కరణ సంస్కృతిని పెంపోందించుకోవడాన్ని గీతం ప్రోత్సహిస్తుంది.

## న్యూఇయర్‌పై డ్రగ్స్‌ముఠా కన్ను..!

**-అప్రమత్తమైన పోలీసులు,ఎక్సైజ్ అధికారులు**

**-ముఠాలను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు**

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతావర్త:** ఈఏడాది మరికొద్ది రోజుల్లో ముగియనుండటంతో న్యూఇయర్ హాడావిడి మొదలైంది. అందుకు అనుగుణంగా వ్యాపారులు తదితరులు ఏర్పాట్ల లో నిమగ్నమైపోయారు. నూతన సంవత్సరం సందర్భంగా డ్రగ్స్ విక్రయదారులు కూడా సిద్దమౌతున్నారు. ప్రతియేటా న్యూఇయర్ వేడుకలకు నగరంలో భారీగా డ్రగ్స్ సరఫరా అవుతుందని గుర్తించిన పోలీసులు దానిని అడ్డుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. కార్పొరేట్ హంగులతో దూసుకెళ్తున్న నగరంలో డ్రగ్స్ కల్చర్ మాత్రం రోజురోజుకూ పెరుగుతుంది. పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి పెద్దమొత్తంలో మాదకద్రవ్యాలు స్వాదీనం చేసుకునాన సరఫరా దారులు మాత్రం వెనకడుగు వేయడం లేదు. విద్యార్థులను టార్గెట్ చేయడంతోపాటు మసాజ్ సెంటర్లు, పబ్‌లు, బార్‌లలో యథేచ్ఛగా విక్రయాలు సాగుతున్నాయి. నార్కోటిక్,డ్రగ్స్ విభాగాలు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ పోలీసులు అప్పుడప్పుడు ఒకరిద్దరిని పట్టుకున్నప్పటికీ డ్రగ్స్ సరఫరాను పూర్తిగా అదుపు చేయలేక పోతున్నారు. పోలీసుల నిఘాకు చిక్కకుండా తమ నెట్‌వర్క్‌ను పెంచుకున్న సరఫరా దారులు ఆఫ్రికాలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థి వీసాపై వస్తూ ఈదందాను ఇక్కడ విస్తరిస్తున్నారు. ముఖ్యంగా ఈముఠాలు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. కోడ్ భాషలోప్రచారం చేస్తూ ఎవరికి అనుమానం రాకుండా తమపని కానిచ్చేస్తున్నారు. ముఖ్యంగా డిగ్రీ ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులను గుర్తించి వారితో పరిచయం పెంచుకుంటున్నారు. మత్తు ముందు గురించి కోడ్‌భాషల ద్వారావారికి వివరిస్తూ దందా ప్రారంభిస్తున్నారు. గతంతో రిస్క్‌తీసుకోకుండా పరిచయం ఉన్నవారు, స్నేహితులద్వారానే డ్రగ్స్ విక్రయించేవారు. క్రమేణా దందాను పెంచాలనే ఆలోచనతో వ్యాపారులు కొత్త పంథాను ఎంచుకున్నారు. వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థుల ఫోన్ నెంబర్లు,సోషల్ మీడియా అకౌంట్లను సేకరించివారికి డ్రగ్స్ రుచి చూపించే ప్రయత్నాలు చేస్తున్నారు.

**కోడ్ భాషలో :** ప్రతియోటా నమోదవుతున్న కేసుల ఆధారంగా డ్రగ్స్ సరఫరా విపరీతంగా పెరిగిపోయిందని గుర్తించిన పోలీసులు ఈదందాకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. రెండేళ్లుగా పలువరుని అరెస్ట్ చేసి కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడంతో సరఫరాదారులు పంతా మార్చారు. సోషల్‌మీడియా ద్వారా వ్యవహారం సాగిస్తూ అనుమానం రాకుండా వివిధ పేర్లతో కోడ్ భాషల్ ఎవరికి కావాలి..ఎంతమోతాదు..ఎక్కడికి డెలివరీ చేయాలనే అంశాలన్నింటినీ కోడ్‌లోనే కొనసాగిస్తున్నారు. హైదరాబాద్‌లో చిన్నచిన్న ఏజెంట్లతో సరఫరా సాగిస్తుండగా పెద్దపె ద్దడీలర్లు, ఢిల్లీ,ముంబై,బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆధారాలు గతంలో పోలీసులకు లభించాయి.

**ప్రత్యేక బృందాలు...**

న్యూఇయర్ నేపథ్యంలో డ్రగ్స్,గంజాయి ముఠాలను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. కొత్తసంవత్సర వేడుకలు సజావుగా సాగేందుకు అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు ప్రత్యేకంగా టీంల ఏర్పాటు చేయడంతోపాటు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈవెంట్ నిర్వాహకులుకానీ,బార్లు,రెస్టారెంట్లలో డ్రగ్స్ సరఫరా చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అసెంబ్లీ స్పీకర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**మొయినాబాద్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** పేదల గొంతుకగా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ ఎల్లప్పుడూ పని చేశారని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ఆయన అసెంబ్లీలో కూడా పేదల పక్షాన పని చేస్తారని మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు గంగని అరుణ్‌కుమార్, గునుగుర్తి విజయ్, దినాకర్, నాలాటి రవి, సామ్ జాయిల్ తదితరులు శనివారం నాడు గడ్డం ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆయన టెక్స్‌టైల్ శాఖ మంత్రిగా పని చేశారని, పేదల పక్షాన అనేక సేవలు అందించారని వారు గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆయనకు రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా అత్యంత గౌరవ, ఉన్నత పదవిని చేపట్టబోతున్నందుకు చాలా ఆనందంగా ఉందని వారు అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ప్రతిపక్షాల గొంతు నొక్కిన దుర్మార్గపు పాలన నుంచి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారని అన్నారు. ప్రజల పక్షాన మాట్లాడే ప్రతి పక్షాలకు గడ్డం ప్రసాద్ తగిన సమయం ఇచ్చి వారికి సహకరిస్తారని అన్నారు. ప్రజలకు మేలు జరుగుతుందంటే ఒక మెట్టు దిగే వ్యక్తి గడ్డం ప్రసాద్ అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ఆరు గ్యారంటీ పథకాల్లో రెండింటిని అమలు చేశారని, మిగిలినవి కూడా రానున్న వంద రోజుల్లో అమలు చేస్తారని అన్నారు.

## షాద్‌నగర్ చరిత్రలో సువర్ణాధ్యాయం

**-అసెంబ్లీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రమాణీస్వీకారం**

**నందిగామ డిసెంబరు9, ప్రభాతవార్త :** షాద్‌నగర్ చరిత్రలో నేడు సువర్ణాధ్యాయమని నందిగామ ఎంపిటిసి,జిల్లా ఎంపి టిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నేత లు పసుల బుచ్చయ్య,మామిడిపల్లి నవీన్ గౌడ్‌లు అభివర్ణించా రు. షాద్‌నగర్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ ఎన్నికల్లో విజయం సాధించి శనివారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయడం షాద్‌నగర్ చరిత్రలో నూతనోధ్యాయం అవిష్కృతమైం దన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో యంగ్ డైనమిక్ లెజెండరీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...కే .శంకరయ్య అనే నేను ..అంటూ అంసెబ్లీలో ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు టపాకాయలు కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



చిన్నశంకరంపేట నుండి చేగుంటకు వెళ్లే బస్సులో ప్రయాణిస్తూ గుర్తింపు చూపిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి



బస్సులో ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలు



ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ మహిళా నాయకులు

# ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల హర్షం

**చిన్నశంకరంపేట మండలంలో..**

**చిన్నశంకరంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రం కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి చెందిందని, ఇక ముందు కూడ మరింత అభివృద్ధి చేస్తామని ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకంలో ఆమె చిన్నశంకరంపేట నుండి చేగుంట వరకు బస్సులో ప్రయాణించారు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఈ మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. మహిళలు దర్జాగా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణించవచ్చని ప్రతి మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు, కూలీలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

**బెజ్జంకి మండలంలో..**

**బెజ్జంకి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే మ్యానిఫెస్టోలో ప్రధాన అంశాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి కుటుంబానికి రాజీవ్ అరోగ్య శ్రీ పథకం రూ.10 లక్షల పెంపును శనివారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించగా మండల కేంద్రంలో మహిళలు బస్సు ప్రయాణం చేసి ప్రభుత్వం అమలు చేసిన పథకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే మొదటి సారి ప్రయాణం చేసిన మహిళలకు మండల నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైల ప్రభాకర్, మానాల రవి, మానాల తిరుమల, బొనగం రాజేశం, శానగొండ శరత్‌కుమార్, పుర్మ చంద్రారెడ్డి, మహేష్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో..**

**హుస్నాబాద్, డిసెంబరు09, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో మొదటి హామీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని శనివారం సోనియా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హుస్నాబాద్‌లోని ఆర్టీసి బస్‌స్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు ప్రయాణం చేసే విద్యార్థినిలు,కూరగాయలు అమ్మే మహిళలు,ఉద్యోగ రీత్య వెళ్లే మహిళలకు ఈ ఉచిత ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్బంగా ఇచ్చిన హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**గజ్వేల్‌లో..**

**గజ్వేల్, డిసెంబర్ 8 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులో మహిళా ప్రయాణీకులకు డిపో మేనేజర్ సురేఖ, గజ్వేల్ ఏసిపి రమేష్‌తో కలిసి ఉచిత టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చుని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా మొదటగా రెండు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకం అద్భుత పథకమని, మహిళలు అందరూ ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చన్నారు. బస్సులో ఉన్న మహిళలు అందరూ ఉచితంగా వారి గమ్య స్థానాలకు చేరుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు నాయిని యాదగిరి, సర్దార్‌ఖాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, మైనార్టీ నాయకులు అజ్గర్, మామిడి కృష్ణ, శ్రావణ్‌కుమార్, మహ్మద్ అజీమొద్దీన్, మహంకాళి చంద్రయ్య, క్యాసారం బాబా, గుండు లక్ష్మణ్, వేణు, లక్ష్మినారాయణ, మండల ఎస్సీ సెల్ నాయకుడు శివులు, న్యాయవాదులు ఎన్నెల్లి స్వామి, ప్రశాంత్, నాయిని తిరుపతి, కరుణాకర్‌రెడ్డి, జిల్లా మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం మండలంలో..**

**కొల్చారం, డిసెంబర్9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా మొట్టమొదటిగా మహాలక్ష్మీ పథకం అమలు చేసిన సందర్భంగా శనివారం మండల పరిధిలోని చిన్నఘనపూర్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు పంచుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పటాన్‌చెరులో...**

**పటాన్‌చెరు, నవంబర్ 9, ప్రభాతవార్త:** మహిళలక ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంపై కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, నేరవేరుస్తుందని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం పటాన్‌చెరులో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్నదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్, మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పటాన్‌చెరు బస్‌డిపో నందు రిబ్బన్ కట్‌చేసి ఉచిత బస్ టికెట్లను మహిళలకు అందచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కెఎస్‌జీయవసేన సభ్యులు పాల్గొన్నారు.

**నర్సాపూర్‌లో..**

**నర్సాపూర్, డిసెంబర్ 8. ప్రభాతవార్థ:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసి బస్ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. ఈమేరకు శనివారం ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ ఆర్టీసి బస్టాండ్ లోమహిళలకు ఉచిత బస్ సౌకర్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, టిపిసిసి రాత్రషన ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుహాసిని రెడ్డి, రవిందర్డ్డి లు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యాంరంటీల పథకాలను ప్రవేశ పెడతామని వారు తెలిపారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసె అనంతరం ఈ ఆరు గ్యారంటీలలో మొదటగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 10 లక్షల కవరేజ్ పథకం లను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈమేరకు నర్సాపూర్‌లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కార్యక్రమాన్ని మహిళలను బస్సులో ఎక్కించి ప్రారంబించడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సోమన్నగారి రవిందర్‌రెడ్డి, సుహాసిని రెడ్డి, చింతల కరుణాకర్‌రెడ్డి, పల్లె జయశ్రీ, లక్ష్మికాంతం, హంసీబాయి, సుజాత , వినోద, కమలా పూల్‌సింగ్, నవీన్‌గుప్తా, స్వరూప నరెంద ర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, ఆంజనేయులుగౌడ్, రామాగౌడ్, ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్, ఉదయ్‌కుమార్, సుదర్శన్‌గౌడ్, మణిదీప్, రియాజ్, హకీమ్, రిజ్వాన్, రాధా కృష్ణాగౌడ్, సురేశ్‌నాయక్, దేవిసింగ్, నరేశ్, రశీద్, అల్తాఫ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ ఆర్టీసి బస్టాండ్ లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంబించిన కాంగ్రెస్ నాయకులు తదితరులు



మహిళలకు ఉచిత బస్సు టికెట్ అందజేస్తున్న నర్సారెడ్డి



మహిళలకు మిఠాయిలు పంచుతున్న కాంగ్రెస్ నాయకులు



ఉచిత బస్సును ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకుడు కాట శ్రీనివాస్‌గౌడ్

## మచ్చలేని నాయకుడిగా పేరుతెచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, డిసెంబరు09, ప్రభాతవార్త**

తనది రాజకీయ వారసత్వ కుటుంబం అయినస్పటికీ ఆయనలో ఏనాడు కూడా అహంకార పూరిత పోకడలు కనిపించలేదు. అందరూ తనవాళ్లే అని బావించారు. పార్టీలకు అతీతంగా పని చేశారు. ఎవరు తన వద్దకు వెళ్లినా చిరునవ్వుతో పలికరించేవాడు. సౌమ్యునిగా, మృదు స్వభావిగా పేరు తెచుకున్నారు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్. గడిచిన పదేళ్లలో నియోజకవర్గ ప్రజలను తన కుటుంబ సభ్యుల్లాగా భావించారు. ఏ రాత్రి తన వద్దకు వెళ్లినా పార్టీలతో మధ్య వర్తులతో సంబందం లేకుండా సహాయాన్ని అందించారు. గుడులు, బడులు, నిరుపేద విద్యార్థుల చదువులు, ఆడబిడ్డల పెళ్లిళ్ళకు, రోగులకు చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఆదుకుని తన సహాయాన్ని అందించారు. అనుకోని రీతిలో ఇటీవల జరిగి న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా నమ్ముకున్న నాయకులు, కార్య కర్తలు, ప్రజలకు అండగా ఉంటానని బరోసా ఇస్తున్నారు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్.

**=హుస్నాబాద్ అభివృద్ధికి తనవంతు పాత్ర...**

హుస్నాబాద్ నియోజకవర్గంలో 2014కు ముందు దారణంగా ఉండేది. నియోజకవర్గంలో సాగునీరు, త్రాగునీరు లేకపోగా కనీసం ఎటు వెళ్లామన్నా రోడ్లు కూడా బాగా లేని పరిస్థితి కనిపించేది. వీటన్నిటిని శాసనసభ్యులుగా గెలిసిన వెంటనే అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి తన్నీరు హరీష్‌రావుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడంతో పాటు వెనకబడ్డ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ఇక్కడి ప్రజలకు అధికారులందరూ అందుబాటులో ఉండాలని ఆర్డీవో కార్యాలయం, ఎసిపి కార్యాలయం, విద్యుత్ డిఈ కార్యాలయం, ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం, బంజారా భవన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, టీచర్ ట్రైనింగ్ భవనం, మండల ప్రజా పరిషత్ భవనం, వ్యవసాయ మార్కెట్, ఎమ్మెల్యే క్యాపు కార్యాలయం, హుస్నాబాద్‌లో ఇండోర్ స్టేడియం, బస్తీ దావాఖానాలు, గాంధీ రోడ్డు, డిపోరోడ్లు వేయడంతో సెంట్రల్ లైటింగ్‌లు వేయించి పట్టణంలో ప్రతీ గల్లీలో సైతం సిసి రోడ్లు వేయించడంతో పాటు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా హుస్నాబాద్‌లో సమీకృత భవన సముదాయాల కార్యాలయం ఏర్పాటు చేయించి శాసనసభ్యులుగా తనవంతు పాత్ర పోశించారు.

**=పదేళ్లు పాలించినా పెద్దగా కనిపించని వ్యతిరేకత...**

గడిచన పదేళ్లు శాసనసభ్యులుగా పాలించినా వొడితల సతీష్‌కుమార్ ఓటమి పాలైనప్పటిని అతనిపై ఏ ఒక్కరు కూడా వ్యతిరేకంగా మాట్లాడడం లేరంటే అతను ఎలాంటివాడో అర్థం చేసుకోవచ్చు. ఒక్క సారి అధికారంలోకి వచ్చిన నేతపైనే ఐదేళ్ళ తర్వాత సహజంగానే వ్యతిరేకత చాలా చోట్లా కనిపిస్తుందని విశ్లేషకులు చెప్తున్నారు. వొడితల పై వ్యతిరేకత ఉంటే మొదటిసారి 30వేల మెజారితో గెలిసిన ఆయన మెజారిటి తగ్గాలి కానీ రెండవ సారి 70వేలు రావమే అతనిపై వ్యతిరేకత లేదని స్పష్టంగా అర్థమౌతోంది. ఆయన ఓటమికి కారణం ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం, అన్ని తానే అయి ప్రచారాలు నిర్వహించడమే కారణమనుకుంటున్నారు.



ఓ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్(ఫైల్‌ఫోటో)

**=నమ్ముకున్న ప్రజలకు భరోసా ఇస్తున్న వొడితల...**

ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రన ప్రజలకు దూరంగా ఉండనని, ఎన్నికల్లో గెలుపు, ఓటమి సహజమని తన ఓటమి పట్ల కార్యకర్తలు అదైర్య పడవద్దని నమ్ముకున్న ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు తనవంతు సహకారం ఎప్పటికి ఉంటుందని బరోసా కల్పిస్తున్నారు. తను అధికారంలో ఉన్న పదేళ్ళు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, సుమారు లక్ష మందికి తాను ఎన్నో విధాలుగా సహకరించానని గుర్తు చేస్తున్నారు. తన ఓటమికి కారణాలు ఏంటని క్షేత్ర స్థాయిలో విశ్లేషిస్తున్నట్లు తెలిపారు.

**=మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు....**

హుస్నాబాద్ వాసనసభ్యులుగా గెలుపొంది, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా ఈ ప్రాంత ప్రజలు తనకు ఇచ్చిన అవకాశంతో ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టిపెట్టి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎప్పుడైన తన అవసరం ఉంటే కచ్చితంగా ముందుకు వచ్చి తనకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణలో నూతనంగా ప్రభు త్వ పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షు డు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మహాలక్ష్మీ పథకం పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని మేడ్చల్ బస్ డిపో ప్రాంగణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్‌తో కలిసి వజ్రేష్ యాదవ్ శనివారం ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు పథకాలను తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపా రు. అందులో మహాలక్ష్మీ పథకంతో పాటు రూ. 10 లక్షల వరకు వర్తించే ఆరోగ్య శ్రీ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారని అన్నారు. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన మూడో రోజే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పథకాలను ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేసి గెలిపించిన రాష్ట్ర ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. మహిళలకు ప్రభుత్వం అందించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉద్యోగుల సమస్యలను నూతన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తాం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 9, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను నూతన ప్రభుత్వ దృష్టికి తీసువెళతా మని మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఒస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు అంశాలపై ఉద్యోగ నాయకులు సుధీర్ఘంగ చర్చించారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్ జిల్లా జెఎసి అధ్యక్షు లు, జిల్లా టిఎన్‌జిఒస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ అధ్యక్షతన జిల్లా సమా వేశం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ మాట్లాడుతూ నూతనంగ ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వంకు నూతన సిఎం ఎ.రేవంత్‌రెడ్డికి ఉద్యోగుల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన కీలక అంశాలపై చర్చించటానికి ఈ సమావేశం ఏర్పాటు చేసుకుని చర్చించినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసువెళతామన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలను పరిష్కరించటానికి, వేతన సవరణ సంఘం పిఆర్‌సిని తక్షణమే అమలు చేయాలని కోరటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ఆరోగ్యకవరేజీని నిర్ధారించాలని అన్నారు. ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించటానికి ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగులం దరికి సకాలంలో వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను సత్వరమే క్లియర్ చేయాలని కోరటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు అమలు, పౌరుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ఉద్యోగులందరు సహకరించటం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు బి. రవిప్రకాశ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిఎన్‌జిఒస్ సెంట్రల్ కమిటీ ఇసి సభ్యులు పాలుబై ఈశ్వర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శామ్యూల్ పాల్, ఉపాధ్యక్షులు ఎస్.హరియాదవ్, కోశాధికారి గిరికాం త్, జెవిడి మారుతి, చంద్, జేమ్స్‌దాస్, రవికుమార్, భాస్కర్, రాంచంద్రం, నజీమా, జ్యోతి, రాంరెడ్డి, సుజాత, పద్మజ, కె.శ్రీని వాస్, శ్రీకాంత్, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో కోడింగ్ నైపుణ్యతపై అవగాహన

**ఘట్‌కేసర్, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ విభాగంలో ఐఈఈఈ-సిఎస్ ఆధ్వర్యంలో 'బ్లైండ్ కోడింగ్' కార్యక్రమం నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎ.మల్లికార్జున్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు తమ కోడింగ్ నైపుణ్యాలను పరిరక్షించుకోవడానికి బ్లైండ్ దోహదపడుతుంద న్నారు. వివిధ విభాగాల నుంచి దాదాపు 180 మంది విద్యార్థులు ఈకార్యక్రమం కోసం నమోదు చేసుకున్నారు. ఫ్యాకల్టీ సమన్వయకర్త డాక్టర్ తృప్తి, విద్యార్థి సమన్వయకర్త ఐశ్వర్య, కార్తీక్‌రావు, డీన్ వి.విజయ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నా న్నారు. ఈవెంట్ విజేతగా సీఎస్ఈ నుంచి కె.శ్రేయరెడ్డి కాగా ఏఐ నుంచి బి.కీర్తన రన్నరప్‌గా నిలిచారు. ఈసందర్భంగా విజేతను అభినందించారు.

## యువతి,యువకుల జీవనశైలి అవసరాలను తీరుస్తుంది

**శామీర్‌పేట డిసెంబరు9, ప్రభాతవార్త :** ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఫ్రస్ట్ ఎస్‌డబ్లువైపి క్రికెట్ కార్డు పరిచయంతో యువత కోసం తన క్రెడిట్ కార్డు ఆఫర్‌ను విస్తరిస్తుంది. నేటి జెన్ జడ్ జనరేషన్ కోసం రూపొందించబడింది. కార్డ్ హోల్డర్లకు మా ఫీచర్ వ్యాపారులు, ఈఎంఐ ప్రయోజనాలు, పూర్తి చెల్లింపు సౌలభ్యం మరియు అనేక రెఫరల్ ప్రయోజనాల ద్వారా అద్భుతమైన జీవనశైలికి సంబంధించిన ఆఫర్లను యువతి యువకుల జీవనశైలి అవసరాలను తీర్చడానికి రూపొందించబడిందని శిరీష్ బండారి అన్నారు.


న్యాల్‌కల్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు


కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు


సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్‌చేసిన కాంగ్రెస్ నాయకులు


మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, స్రవంతి నవీన్‌గుప్త


సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఒకరికొకరు కేట్ తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు


సోనియా గాంధీ జన్మదిన వేడుకల దృశ్యం


ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి గృహంలో సోనియా గాంధీ వేడుకలు జరుపుకుంటున్న అభిమానులు


సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు


సోనియా గాంధీ జన్మదిన వేడుకల దృశ్యం

**న్యాల్‌కల్ మండలంలో..**

**న్యాల్‌కల్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌ను కట్ చేసి ఒకిరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్ధిలింగయ్యస్వామి, నాయకులు యునూస్‌ఖాన్, బొల్లి శ్రీనివాస్, మహబూబ్ పాటిల్, సత్యప్ప, సింగితం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేట పట్టణంలో..**

**రామాయంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం నాడు రామాయంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మెదక్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రామచందర్‌గౌడ్, వై.రమేషరెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, సోనియా గాంధీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమంలో లక్ష్మాపూర్ ఎంపిటీసీ నాగులు, పార్టీ నాయకులు అల్లాడి వెంకటి, ఎనిశెట్టి అశోక్, దోమకొండ యాదగిరి, యుగంధర్‌రావు, జీడిపల్లి సత్యనారాయణ, విప్లవ్‌కుమార్‌తో పాటు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**నిజాంపేట మండలంలో**

**నిజాంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో శనివారం రోజున నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిలాన కార్యదర్శి పంజా మహేందర్, మండల అధ్యక్షులు జిట్టి మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, రవీందర్‌రెడ్డి, మహేష్, నరేందర్, కాకి రాజయ్య, సులేమాన్, భూమాగౌడ్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**శివ్వంపేట మండలంలో..**

**శివ్వంపేట, డిసెంబర్9 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలో శనివారం ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన శివ్వంపేటలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు హాజరయ్యారు. తూప్రాన్-నర్సాపూర్ ప్రధాన కూడలిలో పార్టీ జెండాను మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ ముఖ్య నాయకులు స్రవంతి నవీన్‌గుప్త ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు లక్ష్మీకాంతరావు, కమలా పూల్‌సింగ్, నాయకులు కె. రవీందర్‌గౌడ్, వారాల గణేష్, కె. గణేష్‌గౌడ్, బిచుకుంద అంజయ్య, బిజిలిపురం సత్తయ్య, కమలయ్యగారి వెంకటేష్, షఫీయొద్దీన్, తిరుపతి రాథోడ్, మల్లవరం వెంకట్‌రెడ్డి, భానూరి నారాగౌడ్, భాసంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మంతూరి రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

**అమీన్‌పూర్ మున్సిపాలిటలో**

**అమీన్‌పూర్, డిసెంబర్9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం రోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, కుటుంబ పాలన నుండి తెలంగాణ రాష్ట్రం నేడు కాంగ్రెస్ ప్రభుత్వంతో విముక్తి కలుగుతుందని అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు శనివారం అమీన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మున్నా, కాంగ్రెస్ నాయకులు రమేష్ యాదవ్, కోకల శ్రీనివాస్, ఈశ్వర్‌రెడ్డి, ప్రకాష్, గోపాల్‌రెడ్డి, సురేష్ నాయక్, సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**మెదక్ పట్టణంలో..**

**మెదక్ అర్బన్, డిసెంబర్9 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీదే అని, తెలంగాణ ఇచ్చినందుకు పది సంవత్సరాల తరువాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆమెకు బహుమతిగా ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజోద్దీన్, సురేందర్‌గౌడ్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**మనోహరాబాద్ మండలంలో...**

**మనోహరాబాద్, డిసెంబర్9 ప్రభాతవార్త:** మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు జాతీయ రహదారి వద్ద కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, ఎల్. శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వి. గోపాల్, కాళ్లకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊట్ల సత్యనారాయణ, ఎ. ప్రభాకర్‌గౌడ్, నర్సింహా, ఐలేష్ యాదవ్, శినిగరి కృష్ణ, రాంచందర్, మోహిన్, అన్వర్, ఎం. నాగరాజుగౌడ్, నర్సింహచారి కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్ పట్టణంలో**

**నారాయణఖేడ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి గృహంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ మళ్లీ ఆరు గ్యారెంటీలను ఇచ్చారు. అనంతరం సోనియాగాంధీ జన్మదిన కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె.జోజిరెడ్డి, తాహెర్ అలీ, హన్మంతు, సాయిలు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో..**

**టేక్మాల్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** టేక్మాల్ మండల కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఆదేశాల మేరకు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ప్రధాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు మాన్‌కిషన్, సుధాకర్, విఠల్, సంగమేశ్వర్‌గౌడ్, సత్యనారాయణ, మజర్, మాల్లరెడ్డి, కిశోర్, సాగర్, మహేష్‌గౌడ్, సేవ్యా నాయక్, శివమల్లయ్యలతో పాటు తదితరులున్నారు.

**జహీరాబాద్ పట్టణంలో**

**జహీరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధినేత మాజీ యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌ను నాయకులు కట్ చేసి తీపిని పంచుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాయకులు పండ్లు, బ్రేడ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, కోహీర్ జడ్పీటిసి రాందాస్, నాయకులు ఎంజి రాములు యాదవ్, మైనుద్దీన్, ఎండి ఖాజా, బెజగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో..**

**అల్లాదుర్గం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సదర్భంగా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌ను కట్ చేసి తీపిని ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుశేసారెడిన, గడి పెద్దాపూర్ ఎంపిటిసి సభ్యులు విఠల్‌రెడ్డి, వెంకట్రావుపేట సర్పంచ్ శ్రీశైలం, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బి బలరాం, మండల నాయకులు డి సుబాషఫ్‌రావు దేశ్‌పాండే, అంజాగౌడ్, చేవెళ్ళ శేఖర్, ముస్లాపూర్ సురేష్, ముస్లాపూర్ భూషణం, కురుమ మహేష్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌మండలంలో...**

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను తీగుల్ సర్పంచ్ కప్పర భానుప్రకాష్‌రావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కొండపోచమ్మ ఆలయంలో సోనియాగాంధీ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కడపల్ల కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, బునారి రాజు, చంద్రం, నవీన్, నర్సింలు, బబ్లు, బొక్కల నర్సింలు, వెంకట్, నవీన్, నధీమ్, భానుచారి, బునారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**వర్గల్ మండలంలో ..**

**వర్గల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** వర్గల్ మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో జన్మదిన కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం వర్గల్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మోహన్, సీనియర్ నాయకులు ప్రభుగౌడ్, నిమ్మ రంగారెడ్డి, తూంకుంట గోపాల్‌రెడ్డి, తోట ముత్యాలు, ప్రవీణ్‌గౌడ్, రామచంద్రం, నర్సింలు, వర్గల్ గ్రామ ఉపసర్పంచ్ పసుల రమేష్ ముదిరాజ్, కొండల్‌గౌడ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**సిద్దిపేటలో..**

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అగ్రహ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలో ఘనంగా నిర్వహించారు. ముస్తాబాద్ చౌరస్తా, గాంధీ చౌక్ వద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలను వేర్వేగా నిర్వహించారు. చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, పూజల హరికృష్ణ, గంప మహేందర్‌రావు, బొమ్మల యాదగిరి, ఎం.డి.ఇమామ్(అత్తు), సొప్పదండి చంద్రశేఖర్, మార్క సతీష్, దాసరి రాజు, పూజల గోపికృష్ణ, మజర్ మాలిక్, గయాజుద్దీన్, నవాజ్, సాయి ప్రతాప్, సలీం,షాబుద్దీన్, కొలను నరేష్ పాల్గొన్నారు.

**అక్కన్నపేట మండలంలో..**

**అక్కన్నపేట,డిసెంబరు9,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ 78వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజున ఆ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియా గాంధీ 100 ఏండ్లు సుఖ సంతోషాలతో బతకాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, పార్టీ నాయకులు దరావత్ తిరుపతి నాయక్, మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య, బాల్‌రాజు, చొక్కం గణేష్, కరంటోతు రవితో పాటు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అక్బర్‌పేటభూంపల్లి మండలంలో...**

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), డిసెంబర్9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని దుబ్బాక బ్లాక్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంతో పాటుగా వివిధ గ్రామాల్లో సోనియా గాంధీ చిత్ర పటం ముందు కేక్ కట్ చేసి ఒక్కరికొక్కరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేటభూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గజబింక్ అశోక్, ప్రధాన కార్యదర్శులు బాలమల్లు, యాదవరెడ్డి, బాలగౌడ్, ఫిషర్మెన్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పల్లె అనిల్, ప్రభాకర్ చారి, షేర్‌పల్లి స్వామి, సోషల్‌మీడియ కో ఆర్డినేటర్ గాజుల రమేష్, రెడ్డిబాల్‌నర్సింలు, తీగల స్వామి, మంతూరి బాబు, నగరం వెంకటలక్ష్మి, విజయ, రమ్య, శ్వేత, నందిని తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి మండలంలో..**

**వెల్దుర్తి, డిసెంబర్9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, నాయకులు మల్లేశం, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారంలో..**

**కొల్చారం, డిసెంబర్9 ప్రభాతవార్త:** తెలంగాణ ఇచ్చినందుకు ప్రజలు సోనియా గాంధీ రుణం తీర్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. అలాగే చిన్నఘనపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, చాకలి అశోక్‌ల ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**గజ్వేల్ పట్టణంలో...**

**గజ్వేల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** 14 సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేస్తే అమరుల బలిదానం చూసి తట్టుకోలేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియాగాంధీ ఆమోదం తెలిపిందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని తన నివాసంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు నాయిని యాదగిరి, సర్దార్‌ఖాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, మైనార్టీ నాయకులు అజ్గర్, మామిడి కృష్ణ, శ్రావణ్‌కుమార్, మహ్మద్ అజీమొద్దీన్, మహంకాళి చంద్రయ్య, క్యాసారం బాబా, గుండు లక్ష్మణ్, వేణు, లక్ష్మినారాయణ, మండల ఎస్సీ సెల్ నాయకుడు శివులు, న్యాయవాదులు ఎన్నెల్లి స్వామి, ప్రశాంత్, నాయిని తిరుపతి, కరుణాకర్‌రెడ్డి, జిల్లా మల్లేశం పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేట పట్టణంలో..**

**చిన్నశంకరంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం చిన్నశంకరంపేట పట్టణ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని, పట్టణ సర్పంచి రాజిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగానరేందర్, రాంచందర్, జీవన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

**నర్సాపూర్‌లో..**

**నర్సాపూర్, డిసెంబర్ 8.ప్రభాతవార్థ:** నర్సాపూర్‌లో ఏఐసిసి మాజీ జాతీయ అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రదాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి నివాసంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల మధ్య భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా జరుపకున్నారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, పండ్లు బ్రెడ్ లను పంపిణీ చయడం జరిగింది. అక్కడి నుండి నర్సాపూర్ పట్టణ వీదుల గుండా డిజె సౌండ్ లతో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్లున పాల్గొనగా జై సోనియాగాంధీ, జై కాంగ్రెస్ అంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సోమన్నగారి రవిందర్‌రెడ్డి, సుహాసిని రెడ్డి, చింతల కరుణాకర్‌రెడ్డి, పల్లె జయశ్రీ, లక్ష్మికాంతం, హంసీబాయి, సుజాత , వినోద, కమలా పూల్ సింగ్, నవీన్‌గుప్తా, స్వరూప నరెందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, ఆంజనేయులుగౌడ్, రామాగౌడ్, ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, ఉదయ్‌కుమార్, సుదర్శన్‌గౌడ్, మణిదీప్, రియాజ్, హకీమ్, రిజ్వాన్, రాధాకృష్ణాగౌడ్, సురేశ్‌నాయక్, దేవి సింగ్, నరేశ్, రశీద్, అల్తాఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల బాగు కోరే ప్రజా నాయకుడు మాజీ సిఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ యువజన, బిఆర్ఎస్‌వి విభాగం నాయకులు అకాంక్షించారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగవంతుని దీవెనలు, ప్రజా అశీర్వాదంతో కెసిఆర్ త్వరగా కోలుకుంటారని అశించారు. త్వరగా పూర్తి అరోగ్యంతో కెసిఆర్ కోలుకొని నిండు నూరేళ్ల జీవించాలని అ భగవంతున్ని వేడుకున్నారు. కార్యక్రమంలో రంగధాంపల్లి శ్రీను, జువ్వన కనకరాజు, మెర్గు మహేష్, రజనీకాంత్‌రెడ్డి, రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మహిపాల్‌గౌడ్, బెల్లంకొండ వెంకట్, దికొండ భాస్కర్ అకుబత్తిని రాము, అరవిందెరెడ్డి, గుజ్జ రాజు, సాయిగౌడ్, అంజిరెడ్డి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

**చింతమడకలో :** రాష్ట్ర మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రమాదవశాత్తు గాయపడిన సంఘటన నుంచి త్వరగా కోలుకోవాలని కోరుతూ మాజీ సిఎం స్వగ్రామం చింతమడకలోని శ్రీ సీత పట్టాభి రామ చంద్ర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ హంసకేతన్‌రెడ్డి, ఎంపిటిసి జ్యోతి దేవేందర్, మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్, అకుల రామగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.


సిద్దిపేటలో పూజలు చేస్తున్న పార్టీ శ్రేణులు


చింతమడకలో పూజలు చేస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్ సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, డిసెంబరు 9, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ శాసన సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి శనివారం మండలంలోని కరస్‌గుత్తి సర్పంచ్ సంజీవరెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి చేయగా సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించినట్లు సర్పంచ్ సంజీవరెడ్డి తెలిపారు.

## విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

**-టిఎస్ యస్‌టియు జిల్లా అధ్యక్షుడు సాబేర్ అలీ**



సమావేశంలో మాట్లాడుతున్న టిఎస్ ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలి

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 9, ప్రభాతవార్త:** విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని టిఎస్ ఎస్‌టియూ జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఎస్టీయు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సయ్యద్ సాబేర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వానికి ఎస్టీయు ఎల్లవేళలా సహాయా సహకారాలు అందిస్తుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సివిల్ సర్వీసెస్ జాయింట్ స్థాఫన ఆఫ్ కౌన్సిల్‌ను పునరుద్దరణ చేసి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యారంగంను బలోపేతం చేసేందుకు విధి విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యఓఉలు రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు హఫీస్, జవీన్ రాథోడ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణ కుమార్, ప్రతాప్‌రెడ్డి, సుందర్‌రావుఉ, విజయ్‌కుమార్, శ్రీనివాస్, అంజద్ అలీ పాల్గొన్నారు.

## నాచగిరిలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు


సత్యనారాయణస్వామి వ్రతాలు జరుపుకుంటున్న దంపతులు

**వర్గల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. కార్తీక మాసం నాలుగవ శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 160 జంటలు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను జరుపుకోగా 10 జంటలు స్వామివారి కళ్యాణం, 9 స్వామివారి నిజాభిషేకాలు ఆచరించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ తెలిపారు.

## హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయండి


.మాట్లాడుతున్న వడ్లకొండ రవికుమార్

**హుస్నాబాద్, డిసెంబరు9, ప్రభాతవార్త** హుస్నాబాద్ శాసనసభ్యులుగా భారీ మెజారిటితో గెలుపొంది మంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి చేసి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని భారత చైతన్య యువజన పార్టీ శాసనసభ అభ్యర్థి వడ్లకొండ రవికుమార్ అన్నారు. శనివారం రోజున పట్టణ కేంద్రంలోని తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తాను ఈప్రాంత ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలో తనకు సహకరించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పనిచేస్తుంది

**-మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు అందరికీ అండగా ఉంటారని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మొగుళ్ల కనకయ్య గతకొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున రూ.2 లక్షల బీమా చెక్కును మృతుని భార్య లావణ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ సహకారం అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, కెసిఆర్ చేసిన అభివృద్ధి మున్ముందు ఎవరూ చేయలేరన్నారు. కార్యకర్తలు ఎవరూ ధైర్యాన్ని కోల్పోవద్దన్నారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని భరోసా ఇచ్చారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు త్వరగా కోలుకోవాలని రాష్ట్ర ప్రజలందరికీ సేవలు అందించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జెడ్పిటిసి పంగ మల్లేశం, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, అక్కారం గ్రామ సర్పంచ్ బాల్‌చంద్రం, మద్దిరాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌కె.శ్రీను, వైస్ ఎంపిపి కృష్ణగౌడ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


బీమా చెక్కు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ

## జాతీయ స్థాయి శిబిరాలకు తార బృందం ఎంపిక

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరిగే శిబిరాలకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల (ఎ) అధ్యాపకులు, విదాయర్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్న ప్రసాద్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మానవ వనరులు, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నేసనల్ అడ్వెంచర్ ట్రెనింగ్ క్యాంప్ కు తెలంగాణ కాంటంజెంట్ లీడర్గా అర్థ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ జగదీశ్వర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం 10 మంది వలంటీర్ల (5 మంది బాలుర, 5 మంది బాలికలు) బృంధానికి వ్యవహరిస్తారన్నారు. ఈ నెల 23వ తారీఖు నుంచి జనవరి 1వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో 10 రోజుల పాటు శిబిరాలు కొనసాగుతాయన్నారు. శిబిరాలకు కళాశాల నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ జి రంజిత్‌రెడ్డి (బిఏ ద్వితీయ) ఎంపికయినట్లు పేర్కొన్నారు. ఈ నెల 11 నుంచి 12వ తేదీ వరకు తమిళనాడులోని మదురైలోని కామరాజ్ విశ్వవిద్యాలయంలో జరిగే ఎన్ఎస్ఎస్ జాతీయ సమైఖ్య శిభిరానికి కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ పవన్ గౌడ్ (బిఎస్‌సి తృతీయ) ఎంపికైనట్లు తెలిపారు. కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయి శిబిరాలకు ఎంపిక కావడంతో పాటు కళాశాల అధ్యాపకులు డాక్టర్ జగదీశ్వర్ రాష్ట్రం తరఫున నేషనల్ అడ్వెంచర్ క్యాంపుకు కాంటెంజెంట్ లీడర్గా వ్యవహరించడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్, అధ్యాపక బృంధం ఆనందం వ్యక్తం చేశారు.

## దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి



మనూర్‌లో దర్గాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో కొనసాగుతున్న హజరత్ సయ్యద్ షాదుల్లా హుస్సేని దర్గా ఉర్సు ఉత్సవాల్లో శనివారం నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. దర్గాకు చేరుకున్న ఎమ్మెల్యేను ఉత్సవాల కమిటి బాధ్యులు సాదరంగా స్వాగతం పలికారు. దర్గా వద్ద ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటి బాధ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, సాయిలు, న్యాయవాది సంగన్న, భూపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, భీమన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి శంకుస్థాపన



అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహిస్తున్న స్వాములు

**నిజాంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** నిజాంపేట మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి అయ్యప్ప స్వాములు మరియు దాతలు శనివారం రోజున భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట అయ్యప్ప సేవా సమితి గురుస్వాములు రెడ్డిశెట్టి రవీందర్ మాట్లాడుతూ అయ్యప్ప ఆలయం నిర్మించడం తమకు గొప్పవరమని అయ్యప్ప సంకల్పంతో త్వరలోనే గుడిని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రంజిత్‌గౌడ్, రామచంద్రం, నవీన్‌రెడ్డి, యాదగౌడ్, బాలయ్య, ప్రదీప్‌రెడ్డి, దాతలు పంజా మహేందర్, వై.వెంకటేశం, బాపురెడ్డి, ఆముదరాజు, లాయర్ వెంకటేష్, లక్ష్మీ నరసింహులు, గాలి బాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కోలుకోవాలని పూజలు



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోలుకోవాలంటూ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మనోహరాబాద్, డిసెంబర్9 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పూర్తి ఆరోగ్యంతో ఆసుపత్రి నుండి త్వరగా తిరిగి రావాలని తూప్రాన్ మండలం కాళ్లకల్‌లో ఉన్న బంగారమ్మ దేవాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జెడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్, మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, టీవీరావు, గుజ్జుల స్వామి, పలువురు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏదుల్లాపూర్‌లో కొనసాగుతున్న గ్రామ దేవతల ఉత్సవాలు

**శివ్వంపేట, డిసెంబర్9 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల పరిధిలోని ఏదుల్లాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా గ్రామ దేవతల ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మొదటి రోజు ఊరలమ్మ, బొండ్రాయి, లింగమయ్యల విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గ్రామ దేవతలకు గ్రామస్థులతో కలిసి సర్పంచి కీర్తన హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 11వ తేదీ వరకు జరుగనున్నాయి. ఏదుల్లాపూర్ గ్రామ పరిధిలో ప్రతిష్టించే విగ్రహాలను సర్పంచి కీర్తన హనుమంతరావు విరాళంగా అందిస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు. శనివారం పుల్లంవాడలో గావురంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల కార్యక్రమాల ఏర్పాట్లను ఎంపీపీ హరికృష్ణ, సర్పంచి కీర్తన హనుమంతరావులు పర్యవేక్షిస్తున్నారు. వారి వెంట జైపాల్‌రెడ్డి, పాండురంగం, కల్లూరి వెంకటేష్, సునందరెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదిరెడ్డి, కల్లూరి రాజు,డాక్టర్ కల్లూరి సంతోష్ తదితరులు ఉంటున్నారు.గ్రామ దేవతల ఉత్సవాలు విజయవంతం చేయడానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడాసహకరించాలని సర్పంచి కీర్తన హనుమంతరావు విజ్ఞప్తి చేశారు.

## స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేత

**కౌడిపల్లి, డిసెంబర్ 9.ప్రభాతవార్థ:** మండల కేంద్రమైన కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997..1998 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ పదవ తరగతి క్లాస్‌మేట్ కౌడిపల్లి గ్రామానికి చెందిన శంకర్ గత కొన్నిరోజులుగా లివర్(కాలేయం) సంబందిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలు సుకున్న పదవ తరగతి క్లాస్‌మేట్స్ తమ వాట్సాప్ గ్రూప్ ద్వార సమాచారంతో మిత్రులందరు కలిసి అమౌంట్‌ను జమ చేసి శనివారం కౌడిపల్లిలోని శంకర్ నివాసంలో మిత్రులు కలిసి ఆరోగ్య విషయం పై చర్చించి కాసేపు సరదాగా గడిపి 76 వేల రూపాయిల నగదును అందజేశారు.వారి కుటుంభానికి మనోధైర్యం కల్పించి అవసరమైతే తమకు తోచిన సహాయాన్ని మరల అందజేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈకార్య క్రమంలో శ్రీనివాస్‌గుప్త,పి .ఆంజనేయులు, రాయగిరి,రవిగౌడ్ జె.ఆంజనే యులు,పోల లక్ష్మణ్, యాదులు, సుధాకర్, మనోహర్‌గౌడ్,సత్యం, దూద్యానాయక్,రాజాగౌడ్, పాండునాయక్, బిక్షపతి పాల్గొన్నారు.



పల్లె వెలుగు బస్సులో మహిళల రద్దీ దృశ్యం



మహాలక్ష్మి మహిళలకు ఉచిత పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి



పచ్చ జెండాను ఊపి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

### రామాయంపేటలో...

**రామాయంపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుతుంది. అందులో భాగంగా మహిళలకు రాష్ట్రంలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం....శనివారం మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే... పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో సాయంత్రం మహిళలతో కిక్కిరిసి పోయింది. బస్సులన్నీ దాదాపుగా మహిళలతో నిండిపోతున్నాయి. ఆదివారం ఉంది కనుక తీర్థయాత్రలకు బయలుదేరుతున్నాను కొంతమంది మహిళలు విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల వరకు మధ్యాహ్నము నుండి మహిళలకు టికెట్ తీసుకోవడం లేదని ఆర్టీసీ కండక్టర్లు తెలుపుతున్నారు. అయితే టికెట్ కొట్టి మిషన్‌ను అధికారికంగా లోడు చేయక పోవడం వల్ల ప్రస్తుతానికి మహిళలకు జీరో టిక్కెట్ ఇవ్వడంలేదని కండక్టర్‌లు తెలిపారు. ఆదివారం నుండి మహిళలకు జీరో టికెట్ ఇస్తామని తెలిపారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

### నారాయణఖేడ్ పట్టణంలో...

**నారాయణఖేడ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా నారాయణఖేడ్ పట్టణంలో ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి సతీమణి పి.అనుపమరెడ్డి చేతుల మీదుగా మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయణం పథకాన్ని ప్రారంభించారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత రవాణ సౌకర్యంను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ స్థానిక మహిళలు, విద్యార్థినీలు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సీటి, ఆర్డినరీ, సీటి మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చాన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చున్నారు. . ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సీ.ఐ. శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆనంద్ స్వరూప్ శెట్కార్, రాజేష్ చౌహన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహేర్ అలీ , వీర్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

### దుబ్బాకలో..

**దుబ్బాక, డిసెంబర్9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదు చేతల పార్టీ అని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీలతో అసెంబ్లీ ఎన్నికలో బరిలో నిలిచిన కాంగ్రెస్, ఎన్నికల్లో గెలిచిన తరువాత మొట్ట మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలో మొదటి గ్యారంటీ మహాలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ పార్టీ దేశ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచితంగా అర్టీసి బస్సులో ఉచిత ప్రాయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక పట్టణంలో అర్టీసి బస్సు ప్రాగణంలో కాంగ్రెస్ దేశ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన అనంతరం మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు యేసు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి, మండల బ్లాక్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్, అక్బర్‌పేటభూంపల్లి మండల ఉపాధ్యక్షుడు గజబింకర్ అశోక్, నాయకులు బెల్లి బాల్‌నర్సింలు, బాల్ రెడ్డి, గాజుల రమేష్, మండల మహిళ నాయకురాలు నగరం వెంకటలక్ష్మి, నాయకులు, పాల్గొన్నారు.

### మునిపల్లి మండలంలో...

**మునిపల్లి, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం నుంచి ప్రారంభించిన గృహలక్ష్మి పథకంలో భాగంగా శనివారం మండలంలోని బుదేరాలో మహిళలు ఉచితంగ ప్రయాణించే ఆర్టీసి బస్సును అందంగా ముస్తాబు చేసి ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మధ్యాహ్నం 2 గంటలకు అందంగా ముస్తాబు చేసిన ఆర్టీసి బస్సును, బస్సు డ్రైవర్, కండక్టర్‌లను శాలువా, పూలమాలలతో సన్మానించి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మమిళలకు మిఠాయిలు తినిపించి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పెద్దగోపులారం ఎంపిటిసి సభ్యులు పాండు, మాజీ ఎంపిటిసి సభ్యులు మనోహర్, వెంకట్‌రాములు, కాంగ్రెస్ నాయకులు వీరన్న, మోహన్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగళాముఖి శక్తిపీఠంలో విశ్వంజీ విశ్వయోగి మహరాజ్ ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, డిసెంబర్9 ప్రభాతవార్త:** దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలోని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శక్తిపీఠంలో నెలకొల్పిన శ్రీ భగళాముకి బాలాయలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులోని విశ్వంజీ విశ్వయోగి మహరాజ్ భగళాముఖి శక్తిపీఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ్వంపేట మండలం గూడూరులో జరిగిన శ్రీగురుపీఠం శిలాన్యాస కార్యక్రమంలో పాల్గొన్న విశ్వంజీ విశ్వయోగి మహరాజ్ ఈ అమ్మవారి శక్తిపీఠాన్ని సందర్శించిన విషయం తెలిసిందే. ప్రసిద్ధమైన శ్రీ భగళాముఖిని దర్శించుకున్న విశ్వంజీ విశ్వయోగి మహరాజ్ అమ్మవారి గర్భగుడిలో హరిద్రార్చన జరిగింది. శ్రీ భగళాముఖి అమ్మవారు ఇక్కడ నెలకొని ఉండటం వల్ల ఈ ప్రాంతమంతా ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా మారనుందని అభిప్రాయపడ్డారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ సంకల్పం చాలా గొప్పదని ఈ సందర్భంగా వారిని విశ్వంజీ విశ్వయోగి మహరాజ్ ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి తప్పకుండా శుభాలు కలుగుతాయని ఆశీర్వచనాలు అందజేశారు. సమాజ మేలు కోరుకునే వారు తప్పకుండా భక్తిభావంతో ముందుకు వెళ్లాలని, అప్పుడు దేవుళ్ల కరుణా కటాక్షాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీగురుపీఠం వ్యవస్థాపకులు శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్తలు పైడి శ్రీధర్‌గుప్త, నోముల హనుమంత్‌గుప్త, రాజ్యం భిక్షపతి యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు బి. రవి, ఇసుగారి మల్లేష్, అబ్దుల్ అజీ జ్. పి. నటరాజ్‌గౌడ్‌లు శ్రీ విశ్వంజీ విశ్వయోగి మహరాజ్ ఆశీర్వచనాలు తీసుకున్నారు.



భగళాముఖి శక్తిపీఠంలో పూజలు నిర్వహిస్తున్న విశ్వంజీ విశ్వయోగి మహరాజ్

## 'పొన్నం'కు క్యాబినెట్ ...నామినేటెడ్ రేసులో కర్ణకంటి ?

**హుస్నాబాద్,డిసెంబరు9,ప్రభాతవార్త** హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్‌గౌడ్ శాసనసభ్యులగా విజయం సాధించి కేబినెట్‌మంత్రిగా చోటు దక్కించుకోగా ఆయన విజయంలో కీలకపాత్ర పోషించిన బిజెపి నుంచి అఖరి సమయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కర్ణకంటి మంజులారెడ్డికి రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పోస్టు దక్కనుండనే ఊహాగాపనాలు ఊపందుకున్నాయి.ఈ మేరకు మంజులారెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలో పొన్నం ప్రభాకర్ ఇచ్చిన మాటమీద నామినేటెడ్ రేసుకోసం రేసులో ఉండి తీవ్ర ప్రయత్నాలను కొనసాగిస్తున్నట్లు వార్తలు వినవస్తున్నాయి. తెలంగాణ సాధారణ ఎన్నికల సమయంలో కమలం గూటికి చేరుకున్న సామాజికసేవా కార్యకర్త కర్ణకంటి మంజులారెడ్డికి తీరా ఎన్నికల సమయం ముంచుకురాగా ఇచ్చిన మాట ప్రకారం ఆ పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి తాను ఇచ్చిన మాటను తప్పి బలహీనవర్గాల అభ్యర్థికి సీటు కేటాయించడంతో అనంతరం మనస్థాపానికి గురైన మంజులక్క తీవ్రంగా ఆలోచించి తన యువసేన సభ్యులతో చర్చించి హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు మద్దతును ప్రకటించి పొన్నం గెలుపుకోసం చివరి వరకు తీవ్రంగా పోరాడి విజయం సాధించాక మనసు కదుటపడిన ఆమెను చివరి నిమిషంలో కాంగ్రెస్ గూటికి రప్పించుకున్న పొన్నం పార్టీలోకి వచ్చేముందు ఇచ్చిన మాట ప్రకారం తాను తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంలో కేబినెట్ హోదాలోకి వచ్చిన అనంతరం తనను నమ్మి వచ్చిన, నియోజకవర్గ వ్యాప్తంగా ఇంతకాలం ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేసి ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన కర్ణకంటి సేవలను కాంగ్రెస్ పార్టీలో సైతం వినియోగించుకోవాలనే ఆశయంతో ఈమెకు రాష్ట్రస్థాయిలో మంచి పేరుప్రఖ్యాతులు తీసువచ్చేలా చూసేందుకు శాఖలో అంటే మహిళాకమిషన్ లేదా ఇతర ప్రధానశాఖలోనైనా నామినేటెడ్ పదవిని కల్పించాలని కాంగ్రెస్‌పార్టీ ఆలోచిస్తున్నట్లు సమాచారం.ఈ విషయంపై స్పందించిన కర్ణకంటి మంజులారెడ్డి మాట్లాడుతూ తాను ఎన్నికల ముందు పార్టీలో చేరిన సమయంలో తనకు పొన్నం ప్రభాకర్‌గౌడ్ హామీ ఇచ్చాడని అందులో భాగంగానే తనకు నామినేటెడ్ పదవని కట్టబెట్టవచ్చని ఆశాభావాన్ని మంజులక్క వ్యక్తం చేసింది.ఇదే విషయంలో తనను నమ్మకుండా బిజెపి పార్టీ వేరే అభ్యర్థికి సీటును కేటాయించడం ఎన్నికల అనంతరం లెక్కింపులో బిజెపి అభ్యర్థి కనీసం డిపాజిట్‌ను సైతం పొందకుండా చతికిలపడటంతో తనమనసు కుదుటపడిందని సంతోషంతో కాంగ్రెస్‌పార్టీ తనను ఆదరిస్తుందని ఖచ్చితంగా ఆశాభావాన్ని వ్యక్తం చేస్తోంది.ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం అనంతరం మంత్రివర్గ కూర్పు తర్వాత వీలు కాగానే ప్రభుత్వంలో చేపట్టే అన్ని కార్యక్రమాల్లో భాగంగా నామినేటెడ్‌పదవులను కూడా ఇవ్వనున్న నేపథ్యంలో తనకు కూడా కాంగ్రెస్‌పార్టీ సముచిత స్థానం కల్పిస్తారని మంజులారెడ్డి భావిస్తోంది.



సామాజిక సేవకురాలు, ప్రస్తుత కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి దృశ్యం (ఫైల్‌ఫోటో)

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

**సిద్దిపేట అర్బన్/మిరుదొడ్డి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఎన్ఎస్‌యుఐ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు కొండలవాడి సతీష్, బడికోల్ రాకేష్ యాదవ్, వాసరి అజయ్, జనార్దన్, సాజిద్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### మిరుదొడ్డిలో.

మండల కేంద్రంలోని పాత బస్టాండు అవరణలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా అరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాజీవ్ అరోగ్య శ్రీ కింద రూ.10 లక్షల బీమా, ప్రతి మహిళలకు అర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దెల రాజేశం, చైన్నై భూపాల్‌గౌడ్, మద్దెల సుదర్శన్, రామకృష్ణ, సాయికుమార్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధ పాలన కావాలి

### -లోక్‌సత్తా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పందిల్ల శంకర్

**హుస్నాబాద్,డిసెంబరు09,ప్రభాతవార్త** రాష్ట్రంలో జవాబుదారీతనం,చట్టబద్ధత పాలన కావాలని లోక్‌సత్తా సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పందిల్ల శంకర్ అన్నారు.శనివారం రోజున అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లోక్‌సత్తా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హుస్నాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి జిల్లా కన్వీనర్ మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఇందులో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం జవాబుదారీ తనంగా పని చేయాలని,చట్ట బద్ధ పాలన లంచగొండి జీవనం లేకుండా అందించాలన్నారు.లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పని చేస్తుందని,సుపరి పాలన కొరకు తాము సైనికుల్లా వ్యవహరిస్తామన్నారు.అవినీతి రహిత పాలన అందించేందుకు తమవంతు పాత్ర ఉంటుందని హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు మంత్రి పధవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు చిత్తారి పద్మ,దొడ్డి శ్రీనివాస్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిత్తారి రవి,సంస్థ ప్రతినిధులు కొత్తపల్లి అశోక్,గడిపె మల్లేష్,బూట్ల రాజమల్లయ్యతో పాటు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

## సిపిఎస్ రద్దుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



మంత్రి శ్రీధర్‌బాబుతో టిసిపిఎస్ ఈఏ నాయకులు

**గజ్వేల్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** సిపిఎస్ రద్దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నట్లు టిసిపిఎస్ ఈఏ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల కృష్ణకుమార్, హనుమాండ్ల భాస్కర్‌లు తెలిపారు. శనివారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును హైద్రాబాద్‌లోని తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు అంశం చేర్చారని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని హైద్రాబాద్‌లోని ఆదర్శ నగర్‌లో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు టిసిపిఎస్‌టీఏ రాష్ట్ర కమిటీ వినతిపత్రం అందించారు. 2004 తర్వాత నియమితులైన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం లేక సిపిఎస్ విధానంతో సతమతమవుతున్నారని మంత్రికి వివరించారు. సిపిఎస్ విధానంపై అసెంబ్లీలో చాలాసార్లు మాట్లాడానని, సిపిఎస్ విధానంపై పూర్తి అవగాహన ఉందని, సిపిఎస్ రద్దు చేయుటకు ముఖ్యమంత్రితో చర్చించి కృషి చేస్తానన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన గజ్వేల్ మండల నేతలు



కెటిఆర్‌తో గజ్వేల్ జెడ్‌పిటిసి, సర్పంచ్‌లు, నాయకులు

**గజ్వేల్ టౌన్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్‌కు హైద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో సర్జరీ జరుగగా శనివారం గజ్వేల్ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, బయ్యారం, దిలాల్‌పూర్ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నాయకులు జాలిగామ అశోక్‌రావు, పిట్ల రాములు, బయ్యారం కుమార్, మోహన్‌లు కెసిఆర్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం కెటిఆర్, హరీష్‌రావులను కలిసి మాట్లాడినట్లు వారు తెలిపారు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఉదయం గజ్వేల్ పట్టణంలోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



మహంకాళి ఆలయం వద్ద మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్ టౌన్, డిసెంబర్ 9 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దళపతి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కొనుకోవాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చన నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర దశ దిశ మార్చిన కెసిఆర్ నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం, బిఆర్ఎస్ నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు నవాజ్‌మీరా, పాల్గొన్నారు.

## లిఫ్టులో ఇరుక్కొని కొరియర్ బాయ్ మృతి

**రామచంద్రాపురం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** లిఫ్టులో ఇరుకుని కొరియర్ బాయ్ మృతి చెందిన సంఘటనకు సంబంధించి రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. రామచంద్రాపురం మయూరి నగర్‌కు చెందిన జేమ్స్ (38) కొరియర్ బాయ్‌గా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. పనిలో భాగంగా ఈ నెల 7వ తారీఖున విధులకు వెళ్లిన జేమ్స్ కొరియర్ వాపసు తీసుకునే పనిలో భాగంగా అశోక్ నగర్‌లోని నివాస్ టావర్స్ అపార్ట్‌మెంట్‌లోని 4వ ఫ్లోర్‌కి వెళ్లి కొరియర్ తిరిగి తీసుకుని లిఫ్ట్‌కి డోర్ సమస్య ఉందని తెలియక లిఫ్ట్ డోర్ తీసి అక్కడి లిఫ్ట్ లేని విషయం గమనించకుండా లిఫ్ట్ పై భాగంలో పడిపోగా జేమ్స్‌కు తీవ్ర గాయాలయి అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. మృతుడి భార్య జరిమా ఫిరానయదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.